# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 29 - మార్చి - 2026 : పేజీలు 8


## కలెక్టరేట్‌లో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనం న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్‌లో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా మార్చి నెల మూల విభజన, వ్యర్థ రహితజీవనశైలులు అనే థీమ్‌తో కార్యక్రమం నిర్వహించగా, ఇందులో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారిజయకుమార్‌బాబు,కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్‌కార్యాలయంఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం

మిగతా 2లో

## కాలేజీ యాజమాన్యానికి గంతలు



- విద్యార్థుల తల్లిదండ్రులపై బాదుడు
- జేబు ఖర్చులు, వాషింగ్, వేడి నీళ్ల పేరిట కోట్ల రూపాయల వసూలు
- క్యాంపులకు వెళ్లకపోయినా నెలకు లక్ష రూపాయల ఇంధనం బిల్లు
- బిల్డింగ్ పార్టిషన్ పనుల్లో అక్రమాలకు పాల్పడుతూ అడ్డంగా బుక్కు
- లోకల్ చైర్మన్‌గా చలామణి అవుతున్న శివుడి కుమారుడి పూర్తి వివరాలు మరొక కథనంలో..

*అనంతపురం నగరంలో స్కూల్ జూనియర్ కాలేజీలు నిర్వహిస్తున్న ఒక సంస్థలో లోకల్ చైర్మన్ గా చలామణి అవుతున్న శివుడి కుమారుడి అక్రమాలతో విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారం పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ లోకల్ చైర్మన్ యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టించి విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపుతూ అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తినట్లు ఆరోపణలు వస్తున్నాయి. లోకల్ చైర్మన్ కు సహకరిస్తున్న కల్పతరువు కూడా బాగానే వెనకేసుకున్నట్లు చర్చ జరుగుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపి అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తిన శివుడి కుమారుడి పూర్తి వివరాలను మరొక కథనంలో పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తాం.*

**అనంతపురం మార్చి 28 మనంన్యూస్ :** అనంతపురం నగరంలో స్కూలు, కాలేజీలను నిర్వహిస్తున్న ఒక సంస్థకు లోకల్ చైర్మన్‌గా చలామణిఅవుతున్నవ్యక్తివిద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతూ కోట్లకు పడగలుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జేబు ఖర్చుల కోసం, మరియు దుస్తుల వాషింగ్ కోసం అని విద్యార్థుల నుంచి ఈ ఏడాది వసూలు చేసిన కోటి అరవై లక్షల రూపాయలను శివుడి కుమారుడి ఆధీనంలో ఉంచుకొని ఈ డబ్బులకు సంబంధించి విద్యార్థులతో సమోసాలు, ఎగ్ పఫ్ తినిపిస్తున్నట్లు విద్యార్థులుతెలిపారు. ఈవిధంగా జేబు ఖర్చులు, వాషింగ్ పేరుతో లోకల్ చైర్మన్

మిగతా 2లో

## నేనే రాజు నేనే మంత్రి పక్కా ఫ్రాడ్ !




- ప్రజా వైద్య సేవల ల్యాబ్ మాయం
- నో ఆడిట్, పలువురికి నగదు చెల్లింపులు
- సిబ్బంది వేతనాల చెల్లింపులోనూ మతలబ్
- ఆ చెక్కుల పుస్తకాన్ని పరిశీలిస్తే అధ్యక్ష గోవిందే..
- ఇదీ ఆదిమూర్తినగర్ దేవాలయంపై మరిన్ని అభియోగాలు

*అనంతపురం, మార్చి 28 మనంన్యూస్ :*

మాటలు అలాగే అయితే, చేతుల్లో మాత్రం అప్పటి సేవ దూరమై స్వార్థం శాశ్వత అధ్యక్ష ఆ స్థానం కోసం పడుతున్న పాట్లు అనిర్వచనీయం. ముక్కుసూటిగా చెప్పాలంటే.. ఆ ప్రభుత్వ భూమిలో ఏర్పాటైన ఆ దేవాలయంలో ఆయనే రాజు, ఆయనే మంత్రి. ఏది తప్పు, ఏది ఒప్పు అన్నది ఆయనే నిర్ణయిస్తాడు. ఎవరీ సూచనలు సలహాలు తీసుకోడట. గతంలో ఇలాగే కొందరు సభ్యులు సలహాలు ఇవ్వడానికి పోయి ఆ మందిరంలో సాయి సేవలకు దూరమయ్యారని తెలిసింది. తానే శాశ్వతం.. ఇక తనకు తిరుగు లేదని భావించాడో ఏమో గానీ, అవి నీతి అభియోగాలతో ఆ పవిత్రమైన ఆదిమూర్తి నగర్ దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్నారని బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రజా ఉచిత వైద్య సేవల ల్యాబ్ మాయం :**

అప్పట్లో ఆ దేవాలయం కేంద్రంగా అన్ని రకాల వైద్య పరీక్షలను కేవలం నామ మాత్రపు ఫీజులతో

మిగతా 02లో

## ఆర్డిటీ విషయంలో మీరు చేసిన సాయాన్ని ఎప్పటికీ మరువలేం



- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- అసెంబ్లీ సమావేశం సందర్భంగా సహచర ఎమ్మెల్యేలతో కలిసి సీఎంతో భేటీ
- జిల్లా ప్రజలంతా ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్న సునీత

**రాప్తాడు, మార్చి 28, మనం న్యూస్:** ఆర్డిటి సంస్థ విషయంలో మీరు చేసిన సాయాన్ని అనంతపురం జిల్లా ప్రజలు ఎప్పటికీ మరువలేరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిపై తీర్మానం కోసం శనివారం జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నేపథ్యంలో జిల్లా మంత్రులు, సహచర

మిగతా 2లో

## కనులవిందుగా రాములోరి రథోత్సవం

ముఖ్య అతిథులుగా ఎంపీ పార్థసారథి, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు



**చిలమత్తూరు, మార్చి 28, మనంన్యూస్:** మండల పరిధిలోని కోడూరుతోపులో వెలిసిన కోదండ సీతారామస్వామి రథోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిహిందూపురం ఎంపీ పార్థ సారథి, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ

మిగతా 2లో



## హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

**హిందూపురం మార్చి 28 (మనం న్యూస్)**



స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని శనివారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ,రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు.ఓపి విభాగం, ఐపి వార్డులను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడారు. మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు శుభ్రంగా

మిగతా 2లో

జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



## కలెక్టరేట్‌లో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"

అవరణాన్ని శుభ్రం చేశారు. కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులందరిచేత "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ప్రతిజ్ఞను డిఆర్ఓ చేయించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ హోమ్ కంపోస్టింగ్ ను ప్రోత్సహించాలని, రోజా పారిశుధ్య సిబ్బందికి మీ ఇంటిలోని చెత్తను తడిచెత్త-పొడిచెత్తగా వేరుచేసి అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ని శుభ్రం చేస్తున్నామన్నారు. మన దేహాన్ని ఎలా అయితే శుభ్రం చేసుకుంటామో అలాగే మీ కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ లలో, తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, గతవారం పండుగ నేపథ్యంలో ఈనెల నాల్గవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలేజీ యాజమాన్యానికి గంతలు

ప్రత్యేక కోటి పైగానే జేబులో వేసుకుంటున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వీటితోపాటు ఈయన అన్నింటిలోనూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈయన పైన ఉన్న వ్యక్తులకు కూడా వాటాలు ఇస్తూ విషయం యాజమాన్యం వరకు పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాడని విశ్వసనీయ సమాచారం. కంపెనీ ఇంధన ఖర్చులకోసం ఇస్తున్న మొత్తం చాలడం లేదని మరీ అదనంగా తప్పుడు బిల్లులు పెట్టి ప్రతినెల లక్ష రూపాయలు ఫ్రాడ్ చేస్తున్నట్లు కూడా విమర్శలు ఉన్నాయి. భవనం పార్టిషన్ పనులను భవనం యజమాని చేస్తుండగా తాను పనులను చేయిస్తున్నానని లోకల్ చైర్మన్ యాజమాన్యానికి బిల్లులు పెట్టుకోవడంతో, యాజమాన్యం క్రాస్ చెక్ చేసుకోగా బండారం బయటపడి కిందిస్థాయి ఉద్యోగుపై వేటు పడినట్లు తెలిసింది. శివుడి కుమారుడి అక్రమాలకు సహకరించడంతో కల్పతరువు భారీగా సంపాదిస్తున్నట్లు తెలిసింది. విద్యార్థులపై అదనపు భారం మోపుతూ కోట్లకు పడగలెత్తుతున్న శివుడి కుమారుడిపై యాజమాన్యం చర్యలు తీసుకోకుండా లోకల్ చైర్మన్ పైన ఉన్న వ్యక్తులు కాపాడుతున్నట్లు తెలిసింది. కల్పతరువు, శివుడి కుమారుడి పూర్తి వివరాలను మరొక కథనంలో పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తాం.

## హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

ఉండాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు. స్కానింగ్, ల్యాబ్ పరీక్షలు సకాలంలో నిర్వహించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైనఉచితవైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎటువంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో ఆసుపత్రి డిసిహెచ్ఎస్ అధికారి మధుసూధన్ , సూపరింటెండెంట్, వైద్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 28:** పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు హిందూపురం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహశీల్దార్ జి. వెంకటేశు, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అమరేంద్ర, గ్రామ రెవిన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పక్కా ఫ్రాడ్..!నేనే రాజు నేనే మంత్రి ?

నిర్వహించేవారు. ఇది ఆ అధ్యక్షునికి భారంగా నష్టంగా భావించాడో ఏమో తెలియదు కానీ రాను రాను పూర్తిగా ఆ ఉచిత వైద్య సేవల ల్యాబ్‌ను కనుమరుగు చేశాడని తెలుస్తుంది.

**నో ఆడిట్.. చెక్కుబుక్కును అటకెక్కించి నగదు చెల్లింపులా ?**

అక్కడ జరిగే ప్రతి కార్యం మనసా వాచా కర్మణా మనస్సును సాయి సేవలో నిమగ్నం చేసి దైవకార్యంగా సంకల్పించాల్సి ఉంటుంది. అంతేకాదు అచోట తమది అనుకునేది ఏది కూడా ఉండకూడదు. ఆఖరికి తానే అధ్యక్షుడు అని భావించేవారీ ఆస్థాన కుర్చీని కూడా ఇంటి నుండే తెప్పించుకోవాల్సి ఉంటుంది. అలాంటిది భక్తులు సమర్పించే కానుకలు ముడుపులు నిర్వహణ ప్రజా శ్రేయస్సు, దేవాలయ అభివృద్ధి కోసం మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది ప్రతి పైసా లెక్క తేలేలా. అంతటి గురుతర బాధ్యతను పక్కనపెట్టి సేవను స్వార్థంగా లోలోన అడ్డదిడ్డపు ఆడిట్‌తో నగదు వ్యవహారాలు నడుపుతున్నారని తెలిసింది. గతంలో అధ్య క్షున్ని ఇలాంటివి ప్రశ్నించిన ఆ కొందరు సభ్యులు సైతం దేవాలయానికి నేడు దూరంగా మారారని సమాచారం. ప్రస్తుతం ఉన్నసభ్యుల్లో కూడాఅయోమయం నెల కొందని ఎక్కడ ప్రశ్నిస్తే ఎక్కడ ఉన్న ఆసభ్యత్వం ఊడిపోతుందో అన్న అయోమయంతో ప్రశ్నించడం మానేశారని తెలిసింది. అదే నేడు ఆ అధ్యక్షుని మదిలోనేనే రాజు .. నేనే మంత్రి.. అనేలా అక్కడ వ్యవహారం తయారైందని సమాచారం. నేటికి కూడా ఆ దేవాలయానికి కానుకలు పెద్ద మొత్తంలో వస్తున్న కనీస సేవలు కూడా ప్రశ్నించే తత్వం లేని సభ్యుల వల్ల కనుమరుగవుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఇలా ఒకటి తర్వాత మరొకటి ఆఆదిమూర్తి నగర్ సాయిబాబా దేవాల యంపై విభిన్న అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరింత సమాచారంతో మరింత లోతుగా **'మనం'** మరో కథనంలో పాఠకులకు, ఆ సాయి భక్తులకు వివరించే ప్రయత్నం చేద్దాం.

# కనులవిందుగా రాములోరి రథోత్సవం



ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపైకి చేర్చి, అలంకరించారు. మళ్ళీ ఒకసారి ప్రత్యేక పూజలు నిర్వహించి, జయజయధ్వనాలతో, సీతారాముని జపంతో రథయాత్ర నిర్వహకుల సూచనల మేరకు మోకులను పట్టుకుని భక్తులు రథాన్ని కదలించారు. అరటికాయలు, పూలు, దవలము రథంపైకి సమర్పించి భక్తులు తమ కోర్కెలను మొక్కుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగు రోజులనుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నవమి సందర్భంగా నిన్నటిరోజున కళ్యాణోత్సవం ఘనంగా చేశారు. అత్తారింటికి పంపే ఉత్సవంలో భాగంగా నేడు సీతారాముల దంపతులుకు రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగాసత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన సంతర్పణలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ మురళీ మోహన్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, సీనియర్‌నాయకులునాగరాజు, కొడికొండ బాలాజీ, లక్ష్మీ నారాయణ యాదవ్, జనసేన ఏ.వి.రమణ, తదితర టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, చుట్టుపక్కల గ్రామాల పరిధిలోని భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆర్డిటి విషయంలో మీరు చేసిన సాయాన్ని ఎప్పటికీ మరువలేం

మొదటిపేజీ తరువాయి...

ఎమ్మెల్యేలతో కలిసి పరిటాల సునీత ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోవడం వల్ల జిల్లాలో జరిగిన పరిణామాల గురించి వారు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా ప్రజలతో పాటు తాము కూడా ఈ విషయంలో చాలా ఆందోళన చెందామన్నారు. కానీ మీతో పాటు మంత్రి నారా లోకేష్ పై మాకు గట్టి నమ్మకం ఉందని.. అందుకే ధైర్యంగా ఉన్నట్లు చెప్పారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయ్యే విధంగా మీరు చూపిన చొరవ పై జిల్లా ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయంలో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఆయన జిల్లా ప్రజలకు మొదటి నుంచి మనం హామీ ఇచ్చామని... ఖచ్చితంగా నెరవేర్చడం మన బాధ్యత అనే విధంగా స్పందించారన్నారు. భవిష్యత్తులో కూడా ఆర్డిటికీ మరింత సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి ఉంటాయనే విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఏప్రిల్ 1న నిరాహార దీక్ష విజయవంతం చేయండి

### యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాసులు

**కదిరిరూరల్ మార్చి 28మనంన్యూస్ :**
12వ పిఆర్సి కమిషన్ నియమించాలని 29% ఐ.ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఏప్రిల్ 1న ఒకరోజు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డిలు తెలియజేశారు. శనివారం స్థానిక రోడ్లు మరియు భవనాల అతిథి గృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో 11వ పిఆర్సి అమలుతో బాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురి కావలసి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చినహామీలు నెరవేరుస్తుందని గత 2 సం॥లుగా వేచిచూసాము. అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందన్నారు. ప్రభుత్వం నుండి కనీస స్పందన




లేనందున ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్ల పరిష్కారం కోరుతూ దశల వారి పోరాటానికి యుటిఎఫ్ పిలుపునిచ్చిందని ఇందులో భాగంగా ఏప్రిల్ 1 న జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు, ఈ నిరాహార దీక్షకు ఉద్యోగుల, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, జిల్లా క్రీడా కమిటీ కన్వీనర్ ఆజమ్ బాషా వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనీఫ్, ఖాదర్ బాషా, ఖాజా, ఖాజాపీర్, నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రామ చంద్రారెడ్డి, బిట్రా శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సాయం



**రాప్తాడు,మార్చి 28, మనంన్యూస్:** రాప్తాడు మండలం మారూరు గ్రామ తెలుగుదేశంపార్టీ సభ్యురాలు బుడగ లక్ష్మీదేవి మృతి చెందింది. ధర్మవరపు మురళి స్పందించి లక్ష్మీదేవి అంతిమ కార్యక్రమాలకు రూ. 10వేలు ఆర్థిక సాయంచేశారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతిఒక్కపథకాన్ని అందేలా చూస్తామని, కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షురాలువడ్లమూడి మేనకా దేవి, కేశవ, డీలర్ నారాయణస్వామి ,చీర్ల వెంకటేష్,కడితి రాజు పాల్గొన్నారు.

# బండమీదపల్లిలో పారిశుద్ధం పై అవగాహన



**రాప్తాడు, మార్చి 28, మనంన్యూస్:** రాప్తాడు మండలం బండమీదపల్లిలో మూడవ శనివారం' స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో "మూల విభజన... వ్యర్థరహిత జీవనశైలి" కార్యక్రమాన్ని నిర్వహించారు. నివాసాల్లోని తడి చెత్త,పొడి చెత్త పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని, అలవాటు చేసుకోవాలని, పాఠశాలు, కార్యాలయాల్లో, జీరో వేస్ట్ పద్ధతులు పాటించాలని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ, మానవహారం, ర్యాలీ, చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు, మండల జి ఎస్ డబ్ల్యు ఎస్ అచ్యుతానంద బాబు, పంచాయతీ కార్యదర్శి కుళ్ళాయి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, నాయకులు బోయ వెంకట రాముడు , వెంకటేష్, కేశవయ్య, సచివాలయం అధికారులు పాల్గొన్నారు .

# ఆట పాటల నడుమ... వన భోజనాలు

ఊరంతా పచ్చదనం నీడన సంబరాలు



**రాప్తాడు,మార్చి 28, మనంన్యూస్:** రాప్తాడు మండలం హంపాపురం, రామినే పల్లి గ్రామాలలో ప్రజలందరూ రోజంతా ఆట పాటలతో పచ్చదనం నీడన...వన భోజనాలు కార్యక్రమాన్ని ఆనందంతో నిర్వహించారు. శనివారం ఉదయాన్నే స్థానికులు అందరూ గ్రామంలోని దేవత విగ్రహాలను అలంకరించుకొని, నిత్యవసర సరుకులు గంపలకు ఎత్తుకొని గ్రామం నడి మధ్య నుంచి ఆరు బయట వరకు ఊరేగింపుగా వెళ్లి పచ్చదనం నీడన నిత్యావసరాలు నిల్వ ఉంచి, పిండి పదార్థాలు ఆహారం సామూహికంగా వండుకొని ఆరగించారు. మహిళలు, యువతులు,యువకులు రోజంతా ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. సాయంత్రం దేవతల విగ్రహాలను ఎత్తుకొని గ్రామంలోకి వెళ్లారు. కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.



# ఘనంగా వీర భద్రయ్య 12వ వర్ధంతి సంస్మరణ సభ



**గార్లదిన్నె మార్చి 28 మనం న్యూస్ :** పులివెందుల లోని దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నందు పోలీసు వీర భద్రయ్య 12 వ వర్ధంతి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆర్ఎస్ఎస్ (స్వతంత్ర శాస్త్రవేత్త) మిత్రుడు పులువెందుల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీరామ్ చేతుల మీదుగా ఈ కార్యక్రమంలో దివ్యాంగు ల కు నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జెరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగ కర్త రఘునాద్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా భవి ష్యత్తులో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విదంగాకృషిచేయాలని కోరడమైనది అని అన్నారు. ఈ కార్యక్ర మంలో రచయిత అల్లం రంగ నాయకులు, తెలుగు ఉపాధ్యాయురాలు సరస్వతి , రీసెర్చ్ ఫౌండేషన్ సభ్యులు ప్రణీత్, మహమ్మద్, సుబ్బరాయిడు తదితరులు పాల్గొన్నారు

# కుంచిటి వక్కలిగర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నంజావదూత మహా స్వామీజీ దీవెనలు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ సిద్దేశ కుమార్



**మడకశిర,మార్చి 28,మనంన్యూస్:** కుంచిటి వక్కలిగర ఆరాధ్య దైవమైన పట్టనాయకహళ్లి సంస్థాన మఠం పిఠాదిపతులు శ్రీశ్రీ శ్రీ డాక్టర్ నంజావదూత మహాస్వామీజీ వారికి అమరాపురశీ మండలం,తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె.సిద్దేశ్ కుమార్ పాదాభివందనశీ చేసారు. అనంతరం స్వామీజీ అరటి పండును అందించి సిద్దేశ్ కుమార్ ను నిండుమనసుతో ఆశీర్వదించారు.నీలకంఠాపురంలో శనివారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలు మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మాజీ మంత్రిరఘువీరారెడ్డి స్వగృహంలో స్వామిజీ అతిథి సత్కారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటిసభ్యులుడాక్టర్రఘువీరారెడ్డి దంపతులుశ్రీమతి సునీతరఘువీర్, డాక్టర్ శాంత జయరాం కంటిఅస్పత్రి డాక్టర్ జయరాం,నియోజకవరంలోని కాంగ్రెస్ పార్టీమండలకన్వీనర్లు,నాయకులుఅభిమానులుతదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సామూహిక వివాహ భోజనంలో పాల్గొని

– మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డి దంపతులను దీవించిన శ్రీశ్రీశ్రీ నంజావ దూత మహా స్వామీజీ



**మడకశిర,మార్చి 28,మనంన్యూస్:** నీలకంఠాపురంలో శనివారం నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కర్నాటక లోని శిర తాలూకు పట్టనాయకన హళ్లి(స్పటికపురి)శ్రీ గురుగుండ బ్రమ్మేంద్రనాథ సంస్థానం మఠం పిఠాదిపతులు, కుంచిటి వక్క లిగర వారి ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ డాక్టర్ నంజావదూత మహా స్వామీజీ హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు.అనంతరం స్వామీజీ మాజీ మంత్రి రఘువీరా రెడ్డి నివాసం చేరుకుని శుభ వివాహ భోజనంలో పాల్గొన్నారు. అనంతరం తమఆహ్వానంమన్నించి ఉచిత సామూహికవివాహాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనస్వామీజికిరఘువీరారెడ్డిదంపతులు శాలువా పండ్లు ఫలహారం అందించి పూల హారం వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్వామిజీ రఘువీరారెడ్డి దంపతులకు ప్రసాదంగా పండ్లు అందించి నిండుమనసుతో దీవించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జయరాం, రఘువీరారెడ్డి అన్న చలువమూర్తి,కుటుంబ సభ్యులు మడకశిర నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నీలకంఠాపురం ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ డాక్టర్ శాంతా జయరాం కంటి అస్పత్రి సందర్శన

– పట్టనాయకనహళ్లి(స్పటికపురి) సంస్థానం పిఠాదిపతి శ్రీశ్రీశ్రీ నంజావదూత మహా స్వామీజీ




**మడకశిర,మార్చి 28,మనంన్యూస్:** నీలకంఠా పురంలో ఇటీవలే నూతనంగా ప్రారంభించిన ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ డాక్టర్ శాంత జయరాం కంటి అస్పత్రిని శనివారం కర్నాటక లోని తుమకూరు జిల్లా,శిర తాలూకా పట్టణాయకనహళ్లి స్పటికపురి సంస్థాన మఠం పిఠాదిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ నంజావదూత మహాస్వామీజీ శనివారం సందర్శించారు.నీలకంఠాపురంలో శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఉచిత సామూహిక వివాహ వేడుకలకు స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామీజీ ఎల్ వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీలకంఠాపురం డాక్టర్ శాంత జయరాం కంటి అస్పత్రిని సందర్శించారు.విశాలవంతమైనప్రాంగణంలో నూతంగా నిర్మించిన ఎల్ వి కంటి అస్పత్రిని సందర్శించి ల్యాబ్,ఆపరేషన్ థియేటర్,ఓపి విభాగం,కంటిపరీక్ష కేంద్రం,కంటి అద్దాల భవనం,అస్పత్రి కార్యాలయం తదితర వాటి స్వామీజీ సందర్శించారు.ఈ సందర్భంగా అస్పత్రి ఇంచార్జి నవీన్ అస్పత్రి ప్రజలకు అందిస్తున్న కంటి పరీక్షలు,ఆపరేషన్, ల్యాబ్ తదితర సేవలను స్వామీజికి అయన స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన,కర్నాటక సరిహద్దులోఉన్ననీలకం ఠాపురంలో దేశస్థాయిలో ప్రసిద్ధి గాంచిన ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శాంత జయరాం కంటి





అస్పత్రిని నిర్మించడం,కర్నాటక,ఏపీ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.ముఖ్యంగా స్వాతంత్ర్య సమర యోధులు,మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తి శేషులు ఎన్.శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యుల ప్రత్యేక కృషిని మడకశిర నియోజక వర్గం ప్రజలు ఎన్నటికీ మరచిపోకూడదన్నారు.నీలకంఠా పురంలో దేశ స్థాయిలో పేరు గడించిన ఎల్ వి ప్రసాద్ వారి కార్పొరేట్ స్థాయి కంటి అస్పత్రి ఏర్పాటు చేయడం పట్ల స్వామీజీ మాజీ మంత్రి ,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు,నీలకంఠాపురం దేవస్థానములు కమిటిచైర్మన్ డాక్టర్ రఘు వీరారెడ్డిని అభినందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ వారి డాక్టర్శాంతజయరాంకంటిఅస్పత్రి డాక్టర్ ,అస్పత్రి ఇంచార్జినవీన్,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రంకు పాటుపడాలి

– ఎంపీడీవో లక్ష్మీనరసింహ

**ఆత్మకూరు మార్చి 28 మనంన్యూస్ :** గ్రామాలపరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీనరసింహ పేర్కొన్నారు శనివారం ఆత్మకూరు మండల పరిధిలోని అన్ని పంచాయతీ గ్రామాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు గ్రామాలలో పరిశుభ్రత ర్యాలీలో చేశారు ఇందులో భాగంగా మండల కేంద్రం ఆత్మకూరు నందు ప్రధాన వీధుల్లో అవగాహన పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు అపరిశుభ్రత వల్ల కలిగే నష్టాలు వ్యాపించే వ్యాధులు తెలియజేశారు పరిశుభ్రత వల్ల ప్రజలకు కలిగే ఉపయోగాలు వివరించారు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం సమీప ప్రజల యొక్క బాధ్యతగా భావించి పరిశుభ్రత కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ వలి ఏపీఓ వెంకట్ నారాయణ మెడికల్ ఆఫీసర్ భార్గవి మండల పరిషత్ వైద్యసిబ్బంది టిడిపినాయకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు



# నీలకంఠాపురంలో అంగరంగ వైభవంగా ఉచిత సామూహిక వివాహాలు

▪ సీతరాములు సాక్షిగా ఒక్కటైనా24 జంటలు ▪ 44 ఏళ్లుగా కొనసాగుతున్న సామూహిక వివాహల యజ్ఞం ▪ ముఖ్య అతి థులుగా శ్రీశ్రీశ్రీ నంజావదూత మహా స్వామిజీ
▪ 1982లో ప్రారంభమై ఇప్పటివరకు 4500 పైగా జంటలకు కళ్యాణ భాగ్యం ▪ శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సామాజిక సేవలు అభినందనీయం



**మడకశిర,మార్చి 28,మనంన్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రంగా దిన దినా భివృద్ధి చెందుతున్న నీలకంతపురం దేవస్థానములలో శనివారం అంగరంగా అత్యంత వైభవపేతంగా ఉచిత సామూహిక వివాహాలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏటా శ్రీరామ నవమి వేడుకల మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర్య సమర యోధులు,మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తి శేషులు, స్వర్గీయ ఎన్.శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాల్లో భాగంగా 2026 వరకు సుమారుగా 4500 జంటలు ఒక్కటి కావడం విశేషం .శ్రీరామ నవమి వేడుకల మహోత్సవంలో భాగంగా శని వారం దేవస్థానముల ప్రాంగణంలో శ్రీరామ పట్టాభిషేకం ను భక్తి శ్రద్దలతో అత్యంత వైభవంగా సీత రాముల కల్యాణోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నాటకలోని తుమకూరు జిల్లా,శిర తాలూకు, పట్టణయకనహళ్లి (స్పటికపురి) శ్రీ గురుగుండ బ్రమ్మేంద్రనాథ స్వామీజీ సంస్థాన పిఠాదిపతి, కుంచిటి వక్కలిగర ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ డాక్టర్ నంజావదూత మహా స్వామీజీ హాజరయ్యారు.నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉచిత సామూహిక వివాహ వేడుకలు అత్యంత వైభవంగా జరి గాయి.మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు, దేవస్థానములు కమిటిచైర్మన్ డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకలో లోక



కళ్యాణంకోసం సీతారాముల కళ్యాణంతో పాటు, నిరుపేద కుటుంబాలకుచెందిన24నూతనజంటలుఒక్కట య్యాయి. ఈ సందర్భంగా స్వామితో పాటు, రఘు వీరారెడ్డి దంపతులు శ్రీమతి సునీత రఘువీర్‌లు కలసి స్వయంగా వధు వరులకు నూతన వస్త్రాలు,కాలికి మెట్లు, మంగళ సూత్రం అందించారు. వేద మంత్రాల నడుమ సీతరాముల ఆశీస్సులతో మాంగల్య దారణ జరిగింది.ఈ సందర్భంగా ఉచిత సామూహిక వివాహాలు సందర్భంగా ఒక్కటైన నూతన వధు వరులను స్వామీజీ దీవించారు. వివాహ వేడుకల్లో భాగంగా ఒక నూతన జంట వధూ వరులు తమసాంప్రదాయంప్రకారం గుర్రంపై ఊరేగింపుగా కళ్యాణ వేదికకు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం వధూవరుల బంధుమిత్రు లకు, యావన్మంది ప్రజలకు భక్తులకు ఆలయ ప్రాంగణం లోభారీగా పెళ్లిభోజనం ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్‌రఘువీరారెడ్డిమాట్లాడుతూమాపెదనాన్న స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో 1982లో ఉచిత సామూహిక వివాహాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమాన్ని మా కుటుంబం గత 44 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగిస్తోందన్నారు. ఇప్పటివరకు 4,500 కంటే ఎక్కువ



జంటలకు ఈ వేదిక ద్వారా వివాహాలు జరిపిం చడం మాకు ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు.ఉచిత సామూహిక వివాహాలు అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రఘువీరారెడ్డి దంపతులు స్వయంగా కోలాటం వేసి భక్తులను ఉత్సాహపరిచారు. పల్లె సంస్కృతిని ప్రతిబింబించేలా వారు వేసిన అడుగులు వేడుకకు ప్రత్యేక శోభను తెచ్చింది. ఈ కార్యక్రమంలో రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులు,స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్,సేవామందిరం కెటి శ్రీధర్ దంపతులు ఆలయకమిటీప్రతినిధులు,ఈప్రాంతవాసులే కాక,మడక శిరనియోజకవర్గం,కర్నాటక లోని వివిధ గ్రామాల నుంచి వేలాదిమందిప్రజలుఅత్యధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తేనెటీగల పెంపకందారులకు అవగాహన సదస్సు



**ధర్మవరం అర్బన్ మార్చి 27 మనంన్యూస్** : రాష్ట్ర కార్యాలయం ఖాది, విలేజ్ ఇండస్ట్రీస్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీవోమిలో రాష్ట్రస్థాయి తేనెటీగల పెంపకందారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెవిఐసి రాష్ట్ర సంచాలకులు డాక్టర్ గ్రీప్ ఆశుతోష్ కుమార్ సింగ్ ఏడి, ఆర్ ఎల్ ఎన్ మూర్తి,, గ్రామోద్యోగ్ ఖాదీ సిల్క్ సొసైటీ అధ్యక్షులు శ్రీ హరి ప్రసాద్ , రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్ , 'ఖాదీ సంస్థల కార్యదర్శులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, లోకనాథ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేనెటీగల పెంపకంపై అవగాహన పొందడానికి, తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, భవిష్యత్తు అవకాశాలు,ఉత్పత్తుల, అమ్మకాలు వంటి అంశాలను తెలుసుకోవడానికి సుమారు 80 మంది తేనెటీగల పెంపకందారులు, గ్రామోద్యోగ కళాకారులు, స్థానిక యువత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిరుద్యోగ యువత విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కెవిఐసి అందిస్తున్న వివిధ పథకాల గురించి కూడా వారు ఈ సందర్భంగా వివరించారు.

## మంచో ఫెర్రర్‌ని అభినందించిన నార్పల ఎన్ఎస్ఆర్



**నార్పల మార్చి 28 మనంన్యూస్** : ఆర్డిటి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంచో ఫెర్రర్ కి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డిటి సంస్థకు కేంద్రం ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించడం పట్ల నార్పల సత్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్డిటి సంస్థకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజాబలం ఉందని అందుకే కేంద్రం ప్రజా ఉద్యమాలకు గ్రహించి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణకు చర్యలు చేపట్టిందని నార్పల సత్యనారాయణ రెడ్డి వెల్లడించారు. ఆర్డిటి సంస్థకు వైయస్సార్ సిపి అండగా నిలిచిందని ప్రజా మద్దతు కూడగట్టిందని అందుకే కేంద్రం ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించిందని తెలిపారు. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ఆర్డిటి సంస్థ ముందుకు సాగుతుందని మంచో ఫెర్రర్ ప్రజా సంక్షేమానికి మార్గదర్శకుడని తెలిపారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం మంచో ఫెర్రర్ని కలిసి అభినందనలు తెలిపారు.

# కన్నుల పండువగా సీత రాముల కల్యాణ మహోత్సవం

– సంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన స్వామీజీ మాజీ మంత్రి కుటుంబ సభ్యులు



**మడకశిర,మార్చి 28,మనంన్యూస్:** నీలకంతాపురం దేవస్థాములలో శ్రీరామ నవమి వేడుకలు మహోత్సవంలో భాగంగా శనివారం సీతారాముల కల్యాణో త్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.ఉదయం స్వామి వార్లకు వివిధ అభిషేకములు జరిపించి,ప్రత్యేక అలంకరణ చేసి,మహా మంగళ హారతినిచ్చి కల్యా ణోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు.లోక కల్యాణర్థం సీతరాములకు పట్టాభిషేకం అనంతరం ఉచిత సామూహిక వివాహ వేదికల్లో పాల్గొన్న నూతన వధువరులకు మాశీగల్య దారణ తో వివాహం జరిపించారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మొదట దేవస్థానములు కమిటి చైర్మన్,మాజీ మంత్రి రఘువీరా రెడ్డి దంపతులు శ్రీమతి సునీత రఘువీర్ లు వేసిన గ్రామీణ ప్రాంత జానపద కోలాటం సబికులను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు,కళా కారులు నిర్వహించిన భక్తి పాటల నృత్యం తదితర కార్యక్రమాలను పట్టనాయకనహళ్లి పిఠాదిపతి శ్రీశ్రీశ్రీ నంజావదూత మహా స్వామీజీ,మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డి,సోదరులు చలువ మూర్తి,డాక్టర్ జయరాం,రఘువీరా సతీమణి శ్రీమతి సునీత రఘువీర్,శ్రీరామరెడ్డి కుటుంబ



సభ్యులు,స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు ప్రభాకర్ రెడ్డి,బిఎన్ మూర్తి,ప్రొపెసర్ సదాశివారెడ్డి, సేవామందిరం కెటి శ్రీధర్ దంపతులు,కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు టీవీఎస్ మంజునాథ్,మందలపల్లి నాగరాజు, లోకేష్,నాయకులు డాక్టర్ రవి శంకర్, మడకశిర వాల్మీకి సేవా సమితి అధ్యక్షుడు చింత పండుమోహన్ కుమార్, లోకేష్, కోడిపల్లి మోహన్ కుమార్,కరిదాసనపల్లినరసేగౌడ, ,దొడ్డేగౌడ్, తిప్పే నరసప్ప, తదితరులు, అభిమానులు, వేలాదిమంది మహిళలు, భక్తులు, ప్రజలు,పాల్గొన్నారు.





# జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు...

**ధర్మవరం అర్బన్, మార్చి 28, మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ధర్మవరం వేదికగా శ్రీ సత్యసాయి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మంత్రిగారి నియోజకవర్గ ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ సత్యకుమార్ యాదవ్ గఆశీస్సులతో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియచేసారు.ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్‌లో ఏప్రిల్ 5 మరియు 6వ తేదీలలో ఈ క్రీడా సమరం జరగనుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతిభా వంతులైన వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహిం చడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ పోటీలో గెలుపొందిన విజేతకు : రూ. 15,000, ద్వితీయ విజేత రూ. 10,000 లు అందచేయడం జరుగుతుంది అని అన్నారు.ఆసక్తి గల జట్లు 500 ప్రవేశ రుసుము కట్టి తమ పేర్లను ఏప్రిల్ 2 వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాలోనివాలీబాల్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలోపాల్గొనిఈటోర్నమెంట్‌ను విజయ



వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, స్పోర్ట్స్ సెల్ జిల్లా కన్వీనర్ పామిశెట్టి శ్రీని వాసులు,జిల్లా కార్యదర్శి పార్వతి నాగ ప్రదీప్, శశి కుమార్, కుంచపు నారప్ప, జూటూరు వెంకటేష్, సోమ్లా నాయక్,అశ్వర్థ నారాయణ, శివశంకర్,మదన్, రాజారెడ్డి, రవి,అంజి, తదితరులు పాల్గొన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు శ్రీనివాసులు 8074044161, శశికుమార్ 9182165505

# రంగ.. రంగా..యణ్ణే రంగా...రంగనాథా



**కణేకల్ మార్చి 28 మనం న్యూస్ :** జై రంగ...జై జైరంగా...శ్రీ రంగనాథా పాహిమాం... గోవిందా... గోవిందా...అనే నామస్మరణతో ఆలయ ఆవరణం మారుమోగింది.మండలంలోని యర్రగుంట గ్రామంలో వెలసిన ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ యణ్ణేరంగనాథ స్వామి రథోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా ఆలయం లోని యణ్ణేరంగ నాథ తాతను ప్రత్యేకంగా అలంకరించి శనివారం వేకువ ప్రత్యేక జమున మడుగు రథంను లాగారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో శ్రీ శ్రీ ఎణ్ణేరంగా నాథ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి రథోత్సవంలో ఉంచి ఆలయ పెద్దలు, కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గుమ్మడి కాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారం భించారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని సంద ర్శించి స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించి కర్పూర నీరజనాలు అర్పించారు. వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యుత్ గృహ అవసరాలకు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల పంపిణీ




**ధర్మవరం అర్బన్ మార్చి 27 మనంన్యూస్ :** ఇరాన్,ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నందున ఎల్పిజి గ్యాస్ దిగుమతులు ఆలస్యం అవుతున్నాయని వీటికి ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేస్తున్నామని ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో విద్యుత్ గృహ అవసరాలకు ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన ఇండక్షన్ స్టవ్ లను ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా వినియోగదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లకు బదులుగా ఈ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగమును ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేశామని తెలిపారు. ఇటువంటి అంతరాయం ఉన్నందువలన ఈ ప్రత్యామ్నాయ మార్గమును చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటి ధర 2000 రూపాయల నుంచి 5000 రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. వీటిని కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతేకాక విద్యుత్ ద్వారా గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చు అని వారు తెలియజేశారు. తక్కువ విద్యుత్ ద్వారా గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ బాబు, మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, తేదేప క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గుంటూరు సొసైటీఅధ్యక్షుడుమేకలరామాంజనేయులు, శ్రీనివాసులు,పోతుకుంట రాజు, పామిశెట్టి శివశంకర్, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన

సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**బత్తలపల్లి, మార్చి 28 మనంన్యూస్ :** ధర్మవరం రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తనిఖీ చేశారు. శనివారం ఆయన బత్తలపల్లి కార్యాలయానికి చేరుకోవడంతో సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని రికార్డుల నుపరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రూరల్ సర్కిల్ ఆఫీస్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను ఛేదించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు మర్యాద పూర్వకంగా మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రౌడీ షీటర్ల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాత్రి వేళలో గస్తీలు పెంచి నైట్ విజన్ డ్రోన్ ద్వారా ప్రత్యేక దృష్టి సారించాలని



ప్రతిరోజువాహనాలతనిఖీలుచేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. గ్యాంబ్లింగ్, మట్కా, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా అరికట్టే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమం గురించి, వారి సమస్యలను ఆరా తీశారు. సిబ్బందికి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. రూరల్ సీఐ ప్రభాకర్, సీసీ చిరంజీవి ఎస్సై సోమశేఖర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా శ్రీ సిద్ధారూడా స్వామి రథోత్సవం

**అమరాపురం,మార్చి 28,మనం న్యూస్:** అమరాపురం పట్టణ సమీపంలోని తమ్మడేపల్లి రోడ్డు గుట్టలో వెలసిన శ్రీ సిద్ధారూడా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి రథోత్సవంను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మూడవ రోజైన శనివారం ఉదయం శ్రీ సిద్ధారూడా స్వామివారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు సాయంత్రం దేవాలయంలోని స్వామి వారి ఉత్సవ మూర్తిని మేళ తాళాలతో రథంలో కూర్చుండ బెట్టి దేవాలయం నుండి తమ్మడేపల్లి గ్రామంవద్ద ఉన్న స్వామి వారి పాదగట్ట వరకు భక్తులు రథంలాగి పాదగట్ట వద్ద స్వామి వారిని పట్టం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహా మంగళ హారతినిచ్చి భక్తులకు ఉడికించిన ఉలవలు, అలసందలు, సెన గలుతో పాటుఅన్నప్రసాదంపంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో అమరాపురం పట్టణ వాసులతో పాటు తమ్మడేపల్లి, నాగవ్వనహళ్లి, దేవగానపల్లి, గౌడన కుంట,వీరాపురం,పుల్లీకుంట,బంగారు పాళ్యం, హలుకురు,ఉదుగూరు,మద్దనకుంట, వలస,విరుపసముద్రం గ్రామాలతో పాటు కర్నాటకలోని వివిధ గ్రామాలనుంచి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





# ఆర్డిటికి జీవం....కరువు నేలకు పండగే

కేంద్రం నిధులు కేటాయింపు పై బహుజన కాంగ్రెస్ హర్షం

ప్రోగ్రాం డైరెక్టర్ మంచూను కలిసి ఆత్మీయ పలకరింపు



**అనంతపురం, మార్చి 28మనంన్యూస్ :** రాయలసీమ వ్యాప్తంగా లక్షలాది మంది పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటికీ ప్రభుత్వాలు నిధులు కేటాయించి జీవం పోయడంనిజంగా కరువు నేలలో పండగేనని బహుజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లయ్య ఎగ్గడి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఆ పార్టీ తరపున ఆర్డిటి డైరెక్టర్ మంచు ఫెర్రర్ను కలిసి ఆప్యాయ పలకరింపులతోఆనందంపంచుకున్నారు. ప్రభుత్వాలు ఆర్డిటి సేవలను గుర్తించి నిధులను రెన్యువల్ చేయడం వల్ల లక్షలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చినట్లేనని ఆనందం వ్యక్తం చేశారు. అందరికీ ఉపయోగపడే ఆర్డిటి సంస్థ ఏ కష్టంలో ఉన్న తాముఅండగాఉంటామని,ఆర్డిటి సంతోషంగా ఉంటే ప్రజ లందరూ సంతోషంగా ఉంటారనిఆయనఅభిప్రాయంవ్యక్తం చేశారు.



# కక్కలపల్లి స్కూల్లో “స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర”

– హెడ్మాష్టర్ గొర్తి వెంకట్‌కు ప్రశంసలు

– తడి-పొడి చెత్త వేరుచేసి ఎరువుగా వినియోగం

**అనంతపురము, మార్చి 28 మనంన్యూస్ :** రాష్ట్రంలో ప్రతి నెల నిర్వహిస్తున్న “స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర” కార్యక్రమంలో భాగంగా ఈ నెల “జీరో వేస్ట్ ఇన్ ఇన్స్టిట్యూషన్స్” అనే వినూత్న థీమ్‌తో కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజాసమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి తెలిపారు. శనివారం ఉదయం “స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర” కార్యక్రమంలో భాగంగా కక్కలపల్లి గ్రామంలో, పాఠశాల ప్రాంగణంలో అమలు చేస్తున్న వ్యర్థ నిర్వహణ విధానాలను స్థానికులకు, విద్యార్థులకు ఆయన వివరించారు. చాలా హాస్టళ్లలో తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసే “సోర్స్ సెగ్రిగేషన్” పద్ధతిని సమర్థవంతంగా అమలు చేస్తున్నారని వెంకట్ చెప్పారు. తడి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో డీ కంపోజ్ చేసి ఎరువుగా మార్చి, అదే హాస్టల్ పరిధిలో ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్ వంటి కూరగాయలను పండించేందుకు వినియోగిస్తున్నారని చెప్పారు.దీని ద్వారా హాస్టల్‌కు అవసరమైన కూరగాయల కొనుగోలువ్యయం గణనీయంగా తగ్గుతుందని వివరించారు. తడి చెత్త నుంచి ఉత్పత్తి అయ్యే ద్రవాన్ని హైడ్రోపోనిక్స్ విధానంలో వినియోగిస్తూ మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. పొడి చెత్తను ప్రతి గురువారం “స్వచ్ఛరథం” ద్వారా సేకరించి రీసైక్లింగ్‌కు పంపిస్తున్నారన్నారు. ఈ విధంగా హాస్టల్లో ఉత్పత్తి అయ్యే చెత్తను సమర్థవంతంగా నిర్వహిస్తూ “చెత్త నుంచి సంపద” అనే భావనను కార్యరూపంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను జిల్లాలోని అన్ని హాస్టళ్లు, ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థల్లో అమలుచేయాలని తెలిపారు. ఒకటి, రెండు నెలల్లో అన్ని సంస్థల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ సురేష్ కృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ గణేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ తనూజ, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్, స్థానికులు, వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభిమానం ఉట్టి పడేలా... శైలూ జన్మదిన సంబరాలు

▪ భారీగా తరలివచ్చిన వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ▪ జనసంద్రంగా నివాసప్రాంతం ▪ ముఖ్య నేతల మధ్య జన్మదిన కేక్ కటింగ్‌తో వెలిగిన మాజీమంత్రి



**బుక్కరాయసముద్రం మార్చి 28 ,మనంన్యూస్:** మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజ నాథ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలోని తన నివాసంలో వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతపురంజిల్లాపార్టీఅధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి , కళ్యాణదుర్గం నియోజకవర్గం తలారి రంగయ్య మండలాలముఖ్యనాయకులు, వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తమ అభిమాన నేతకు శుభాకాంక్షలు తెలపడానికి వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి పుష్ప గుచ్చాలు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజ కవర్గ వ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నేతలు కార్యకర్తలు అభిమానులుఆయననుఆశీర్వ దిస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని పార్టీ పదవులు స్వీకరించాలని కోరుకున్నారు. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూతమ పుట్టినరోజు సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి ఆశీర్వదించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులందరికీహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రేమ, అభిమానం తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలన్నారు. సింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎప్పటికీ కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులు, నాయ కుల సహకారంతో మరింత సేవ చేసే అవకాశాలు రావాలని కోరుకుం టున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారి నమ్మకాన్ని



నిలబెటు ్టకుంటానని స్పష్టం చేశారు. తమ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు ,అభిమానులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడ్డెర్ల సంక్షేమంపై హర్షం

– చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం




**ఆత్మకూరు మార్చి 28 మనంన్యూస్ :** వడ్డెర్లకు సంక్షేమ ఫలాలు అందించినందుకు వడ్డెర్ల సొసైటీ వారు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు శనివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ శ్రీనివాసులుఅధ్యక్షతన అభినందనకార్యక్రమంనిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారం వడ్డెర్ల సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15% కొండ క్వారీల లీజు మొత్తంలో 50% రాయితీ ప్రభుత్వ పరంబోకు అసైన్మెంట్ భూముల్లో ట్రావెల్ తోలుకోవడానికి ప్రభుత్వం అనుమతి కల్పించింది ప్రభుత్వానికి వడ్డెర్ల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో వడ్డే నాగేంద్ర సరళ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి మదిగుబ్బ లక్ష్మీనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏకాంత వడ్డే సర్దార్అప్పవడ్డేవెంకటరాముడువడ్డే శ్రీనివాసులు గోవిందు రామాంజనేయులు ఉమేష్ నాగేష్ రామకృష్ణ ఓ సూరన్న పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## ఆ ఊర్లో ఒకరోజు ఖాళీ

**బత్తలపల్లి మార్చి 28 మనంన్యూస్ :** శ్రీరామనవమి పండుగ తరువాత వనవాసం వెళ్లడంతో ఆ ఊర్లన్నీ ఒకరోజు ఖాళీ అయ్యాయి. శనివారం బత్తలపల్లి మండలం గంటాపురం, లింగారెడ్డిపల్లి, మాల్యవంతం, సంజీవపురం, గుమ్మలకుంట, అప్రాచెరువు గ్రామాలలో గ్రామస్తులందరూ కలసి ఆయా గ్రామాల సమీపంలోకి వరవాసం వెళ్లారు. వీటితో గ్రామాలన్నీ జన సంచారం లేక ఖాళీగా దర్శనమిచ్చాయి. గ్రామంలోని రామలక్ష్మణ సీత ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పొలాల వద్ద ఆయా గ్రామాల చెందిన ప్రజలు వంట వార్పు చేసుకుని సాయంత్రం తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఆనవాయితీ ప్రకారం బొడ్డురాయికి టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఎవరి గృహాలకు వారు చేరుకున్నారు.



## మండలంలో స్వచ్ఛ రథంను ప్రారంభించిన ముల్లంగి నారాయణస్వామి

**బొమ్మనహాల్ మార్చి 28 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో స్వచ్చాంధ్ర –స్వర్ణంధ్ర లక్ష్యం తో ప్రతి ఇంటి నుండి ప్లాస్టిక్ తడి /పొడి చెత్తను సేకరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గా ఆయా జిల్లా, నియోజకవర్గం, మండలాలల్లో స్వచ్ఛ రథాలను ప్రారంభించిన విషయం విదితమే. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని ప్రజా పరిషత్ కార్యాలయంలోశనివారం ఎంపీడీఓ విజయభాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా మండల టీడీపీ సీనియర్ నాయకుడు, ఎంపీపీ భర్త అయిన ముల్లంగి నారాయణస్వామి హాజరై జెండా ఊపి స్వచ్ఛ రథం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముల్లంగి నారాయణస్వామి మాట్లాడుతూ ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలను సాధించడం మరియు ప్లాస్టిక్ రహిత పర్యావరణంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ళలోని ప్లాస్టిక్ /పాడైన ఇనుప వస్తువులను ఈ రథానికి ఇస్తే వాటికి బదులుగా నిత్యావసర సరుకులు లేదా నగదు పొందే సౌకర్యం కలవు. కావున ప్రజలు సహకరించి స్వచ్ఛ రథాన్ని వినియోగించుకొని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా అందరూ కలిసి కట్టుగా పని చేద్దాం అని అన్నారు. ఈ కార్య



క్రమంలో కె. మల్లికార్జున, డిప్యూటీ ఎం పీడీఓ, ఎంపీటిడీఓ వెంకటరమణ, మండల యూత్ అధ్యక్షులు రాము, సచివాలయం సిబ్బంది కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడిల్లో సమయపాలన పాటించాలి

– సిడిపిఓ ఉమా శంకరమ్మ

**రాప్తాడు, మార్చి28 మనం న్యూస్:** మెరుగైన ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, అంగన్వాడీ కేంద్రాలలో సమయపాలనది పాటించాలని సిడిపిఓ ఉమా శంకరమ్మ పిలుపునిచ్చారు. శనివారం రాప్తాడులోని స్థానిక ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాల్లో 0–5 సంవత్సరాల పిల్లలందరి తల్లులను సమావేశపరచి వారి పిల్లల బరువులు , ఎత్తులు తీసి పోషణ ట్రాకర్ యాప్ నందు నమోదు చేయాలన్నారు. ప్రతి చిన్నారిని ప్రతి నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ లోపు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రానికి చిన్నారుల తల్లిదండ్రులు పిలుచుకొని వచ్చి పిల్లల బరువులు, ఎత్తులు తీయించుకొని పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య స్థితి ఏ విధంగా ఉన్నది అని తెలుసుకోనెలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి చిన్నారి వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు కచ్చితంగా ఉండాలని అలా లేకపోతే సంబంధిత అంగన్వాడీ కార్యకర్తపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారము ఇస్తూ అంగన్వాడీలో అందించే పాలు గుడ్లు, బాలామృతంతో పాటు ఇంటిలో కూడా అదనపు ఆహారం ఇచ్చేలా తల్లిదండ్రులకు సూచిం చాలన్నారు. గర్భవతిగా ఉన్నప్పటి నుంచే బాలింతవరకు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం కూడా సక్రమంగా లబ్ధిదారులే వినియోగించుకోవాలని తెలిపారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలకు ప్రతి రోజు మంచి పౌష్టికాహారము



ఉడికించిన కూరగాయలు, పండ్లు, ప్రోటీన్లు కలిగినఆహారం,చిరుధాన్యాలతో కలిగిన ఆహారము పిల్లలకుపెట్టాలని,ప్రతిరోజు పిల్లలతో వ్యాయామం చేయించవలెనని, అలాగే మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను అంగన్వాడి కేంద్రానికి తప్పకుండా పంపాలని తల్లులకు అవగాహన కల్పించాలాన్నారు. ప్రతి నెల పిల్లలకు తీసిన బరువు ,ఎత్తులను పోషణ ట్రాకర్ యాప్ లోనూ, రికార్డులోనూ ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలనిఅంగన్ వాడి కార్యకర్తలకు సూచించారు.

## రఘు ఎడ్జ్ సైనిక్ స్కూల్ పై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ధర్మవరం అర్బన్ మార్చ్ 27 మనం న్యూస్ :** రఘు ఎడ్జ్ సైనిక్ స్కూల్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి అని ధర్మవరం పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రాజేశ్వరి గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అనంతరం మంజుల నరేంద్ర మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా రఘు ఎడ్జ్ సైనిక్ స్కూల్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం విధించిన నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ ముందస్తు ప్రచారాలు మరియు అడ్మిషన్లు చేపడుతున్నారు ప్రస్తుతం పాఠశాల నిర్మాణ దశలో ఉన్నప్పటికీ,విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండానే పట్టణంలోని పలు ప్రాంతాల్లో బ్యానర్లు ఏర్పాటు చేసితల్లిదండ్రులనుఆకర్షించే విధంగా మోసపూరిత



ప్రకటనలు చేస్తున్నారు. రఘు ఎడ్జ్ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసిన అన్ని బ్యానర్లను వెంటనే తొలగించాలి. విద్యాశాఖ నుంచి పూర్తి అనుమతులు లేకుండా ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న యాజమాన్యంపైశాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. సంబంధితపాఠశాలకు వెంటనే నోటీసులు జారీ చేయాలి. విద్యాశాఖ అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహణ చట్టవిరుద్ధమని ప్రజలకు తెలియజేసేలా పాఠశాల ఎదుట అవగాహన బోర్డు ఏర్పాటు చేయించాలి. అనుమతులు పొందిన తరువాత, విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత మాత్రమే అడ్మిషన్లు చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేయాలి. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే, ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సంబంధిత కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకార్యక్రమాలుచేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిఎస్సు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నందకిషోర్, మోహిత్, గుణవరుణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## త్రాగు నీటి సమస్యను తీర్చిన బలరాం రెడ్డి



**బొమ్మనహాల్ మార్చి 28 మనంన్యూస్** : మండలంలోని శ్రీధరగట్ట గ్రామం లో గతకొద్ది రోజుల నుండి త్రాగు నీటి సమస్యతో శతమతమవుతున్న ప్రజలు అధికార పార్టీ మండలకన్వీనర్,ఆ గ్రామ టీడీపీసీనియర్ నాయకుడు బలరాం రెడ్డి దృష్టికితీసుకెళ్లారు.వెంటనేఆయనస్పందించి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మెరకు పైప్ లైన్ కొరకు గత సంవత్సరాలనుండి పేరుకుపోయిన కంప చెట్లని జేసీబీ సహాయంతో తొలగించి కొత్త బోర్ నుండి పైప్ లైన్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్య కు చెక్ పెట్టారు.ఈ నేపథ్యంలో త్రాగు నీటి సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యే కాలవ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**గుడిబండ మార్చి 28 మనంన్యూస్** : మండల పరిధిలోని హి రే తుర్పి గ్రామంలో పురాతన కాలం నాటి ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయ స్వామికి శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని స్వామివారికి రంగు రంగుల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక అలంకరణ భక్తులను ఎంతోఆకర్షించింది.భక్తులకొంగు బంగా రంగాను కోరిన కోరికలు తీర్చే మహా స్వామి వారిని భక్తులు కొలుస్తుం టారు. చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు శనివారం అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు. స్వామివారికి మహా మంగళహారతి, అభిషేక కార్యక్రమాలను నిర్వహించినట్లు అర్చకులునవీన్స్వామి తెలిపారు. స్వామివారికి నిత్య పూజలు నిర్వహిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలు అందించినట్లు అర్చకులు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ముల్లంగి



**బొమ్మనహాల్ మార్చి 28 మనంన్యూస్** : మండలం లోని ఉప్పరహాల్ గ్రామంలో వేస్తున్న సీసీరోడ్డు నిర్మాణపనులను పరిశీలించిన ఎంపీపీ ముల్లంగి నాగమణి నారాయణస్వామి.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో ప్రతి గ్రామాలలలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు నీరుగా అందుతున్నాయని అన్నారు.గత సంవత్సరాల కాలంనుండి ఉప్పరహాల్ గ్రామ ంలో సీసీ రోడ్డులేక ఇబ్బందులు పడుతున్నందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు కింద రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన డేగల కృష్ణమూర్తి

**సింగనమల మార్చి 28 మనం న్యూస్** : శింగనమల మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ తండ్రి నాయన వారి పల్లి మాజీ సర్పంచ్ గుత్తా నరసయ్య ఈరోజు మృతి చెందడంతో ఆయన భౌతికాయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి మాసుల చంద్రమోహన్ నాగముని కొయ్యగూర పెద్దన్న తదితరులు నివాళులర్పించడం జరిగింది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగముని మాసూల్ చంద్రమోహన్ కొట్టాల సురేష్ కొయ్యగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు



# కల్లూరు ఉలకలేశ్వర స్వాముల దేవాలయంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు





**- వందలాది భక్తులతో ఘనంగా ముత్యాల పల్లకి ఉత్సవం - ఆకట్టుకున్న అఘోరా వేశాదారణలు, అగ్ని విన్యాసాలు**



**హిందూపురం (మనం న్యూస్) మార్చి 28:** శ్రీ సత్య సాయి జిల్లా లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో కురుబలు ఆరాధ దైవంగా భావించే ఉలకలశ్వరస్వామి,బీరలింగేశ్వర స్వామి దేవాల యంలో శ్రీరామనవమి వేడుకలుఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆశేష భక్తుల నడుమ శివ పార్వతుల శివలింగ మూల విరాట్ విగ్రహాలకు వేద పండితులు ప్రకాష్ శాస్త్రి, పణిభూషణశర్మ శ్రీనివాస్ మూర్తి వేదమంత్రాలతో అభిషేకాలు.అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రాత్రి వేళలో ఆలయ ధర్మకర్త స్వర్గీయ నారాయణప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆశేష జన సందోహంనడుమ మేళ తాళాలతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఉలకలేశ్వర స్వామి ముత్యాల పల్లకి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల ఉత్సహ విగ్రహాలకు వివిధ రకాల పూలంకరణ గావించి భక్తాదులు స్వామి వారిని ముత్యాల పల్లకిలో అధిరోహిం చారు.ముత్యాల పల్లకి ముందు బాగాన మేళ తాళాలతో డప్పు లతో వీరభద్ర స్వామి శివ పార్వతుల.అఘోర వేషధారణతో నిర్వహించిన కళాకారుల నృత్యాలు. విన్యాసాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధానంగా అఘోర కళాకారుడు నిర్వహించిన అగ్ని విన్యాసాలు పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.ఆశేష జన సందోహం నడుమ ఎంతో ఉత్సాహంతో ఆలయం వద్ద నుండి ప్రాథమిక పాఠశాల పాత పంచాయతీ కార్యాలయం.బీసీ కాలనీ మీదుగా గ్రామ దేవత సప్పలమ్మ దేవి ఆలయం వరకు సాగిన ముత్యాల పల్లకి ఉత్సవం కార్యక్రమంలో వందలాదిమంది భక్తాదులు పాల్గొని స్వామి వారికి పూజలు గావించి ముత్యాల పల్లకి ఉత్సవాన్ని తిలకించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త స్వర్గీయ నారాయణప్ప కుమారుడు అశ్వత్తప్ప ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పెద్దలు. ఆధ్యాత్మిక గల యువకులకు స్థానిక బ్రాహ్మణులకు తదితరులకు ఘనంగా సన్మానం చేశారు.



## పావని హాస్పిటల్ అధినేత పితృవియోగం

**నివాళులర్పించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్**



**సింగనమల మార్చి 28 మనంన్యూస్:** శింగణమల మండలం నయన వారిపల్లికి చెందిన పావని హాస్పిటల్ అధినేత రవీంద్ర గుత్తా తండ్రి నరసయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. నివాళులు: నయనవారిపల్లిలోని వారి స్వగృహానికి చేరుకున్న ప్రముఖులు నరసయ్య భౌతికకా యానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, సాకే శైలజానాథ్ మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వ యకర్త,నార్పల సత్యనారాయణ రెడ్డి, తరిమెల గోకుల్ రెడ్డి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శినేతలు రవీంద్ర గుత్తా కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి. కె రామకృష్ణ..**



**కూడేరు మార్చి 28 (మనం న్యూస్) :** భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో కమ్మూరు పొలం సర్వే నంబర్ 564 లోగల 11 ఎకరాలు ప్రభుత్వభూమిలో నిరుపేద లు కొట్టాలు గత కొన్ని నెలలుగా వేసుకోవడం జరిగినది.ఈ ప్రాంతాన్ని కూడేరు మండలం సిపిఐ నాయకులు కోరిక మేరకుశనివారం సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ ఈ కాలనీ కి రావడం జరిగినది ఈ సందర్భంగా.కే రామకృష్ణ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని ఎన్నికల సందర్భంగాహా మీఇచ్చార న్నారు. ఆహామీని రెండు సంవత్సరాలనుండిరాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోలేదు అన్నారు.వెంటనే ఎన్నికల హామీని నిలుబెట్టు కొ వాలన్నారు ఈ విషయమై ఈ స్థలంలో కొట్టాలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టా ఇచ్చి పక్కా గృహాలు నిర్మించే విధంగా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్,తో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా.కృషి చేస్తామని నిరుపేదలైన కొట్టాల వేసుకున్న వారికి ఆయన హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి కేశవరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు జె మల్లికార్జున, మండల కార్యదర్శి బి నాగేంద్ర, సిపిఐ నాయకులు బి రమణ, అరవకూరు మలరాయుడు, సిపిఐ సిని యర్నాయకులు శ్రీరాములు, రమణప్ప. వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్ర . కాశింపీ రా.అక్కులప్ప. తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర జీరో పావర్టీ పి4పై సూచన సలహాలు

**గుడిబండ మార్చి 28 మనం న్యూస్** : ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణ ఆంధ్ర జీరో పార్టి పి4 కార్యక్రమం పై గుడిబండ ఎంపీడీవో కేశవరెడ్డి ప్రకటన మూలంగా సూచనలు సలహాలు అందించే విధంగా శనివారం ప్రకటన విడుదల చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియ జేయడం ఏమనగా రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించడం లక్ష్యంగా అమలు చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని అత్యంత నిబద్ధతతో విశేష ప్రచా రంతో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిం చడంతో ఈ కార్యక్రమం ప్రకటన మూలంగా విడుదల చేయడమైనది .ఈ నేపథ్యంలో వసుదైవ కుటుంబం అనే భావనతో గివ్ బ్యాక్ టు సొసైటీ అనే నినాదంతో విస్తృతస్థాయి లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచి ఒక మంచి భవిష్యత్తును కల్పించడం ప్రధాన లక్ష్యంగా పేదరికం ని పూర్తిగా నిర్మూలించడం ఆర్థిక వెనుకబడిన కుటుంబాలను గుర్తించి సహాయం అందిం చడం ప్రతి కుటుంబానికి వ్యక్తిగత అభివృద్ధి మార్గాలను రూపొందించడం వంటి ఆశయాలను కొనసాగించే కార్యక్రమాలు నేడు ఆదివారం మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించబడును అందుకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కేశవరెడ్డి పేర్కొన్నారు.

# పండ్ల తోటల రైతులను ఆదుకోండి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమగ్ర పండ్లతోటల అభివృద్ధి ప్రణాళిక
- ఎనిమిది ప్రోత్సాహకాలతో పండ్ల తోటల రైతులకు ప్రయోజనం కలుగుతుందని వినతి
- అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన అనంత రాముడు



**అనంతపురం మార్చి 28 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతులకు ప్రోత్సాహకాలు అందించాలని అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతు సంఘం తరపున ప్రముఖ రైతు, అనంతలక్ష్మి విద్యాసంస్థల అధినేత అనంత రాముడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విన్నవించారు. సీఎం చంద్రబాబు ఈ అంశాలకు సానుకూలంగా స్పందించినట్లు అనంత రాముడు తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితమే అనంతలక్ష్మి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ)ని పరిచయం చేసిన అనంత రాముడు అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతు సంఘం తరపున పండ్ల తోటల రైతులకు ప్రయోజనం చేకూర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరారు.

**1.తుంగభద్ర మరియు కృష్ణా నదుల నుంచి వరద నీటిని తరలించుట...** తుంగభద్ర ఎగువ కాలువ ఆంధ్ర సరిహద్దు వరకు ఉన్న కర్ణాటక ప్రాంతంలో 4000 క్యూసెక్కుల సామర్థ్యంతో ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో కూడా పీఏబీఆర్, ఎంపీ ఆర్ రిజర్వాయర్ల వరకు 4000 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని తరలించేలా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయవలెను. తుంగభద్రా రిజర్వాయర్ నుంచి త్వరితగతిన వరద కాలువ నిర్మించవలెను. ఈ వరద కాలువను పీ.ఏ.బీ.ఆర్ జలాశయమునకు అనుసం ధానించవలెను. తుంగభద్ర నుంచి తరలించిన జలాల నిలువ వినియోగమునకు రాయదుర్గం నియోజకవర్గం ఉంతకల్లు దగ్గర పది టీఎంసీల సామర్థ్యంతో కొత్త రిజర్వాయర్ నిర్మించవలెను. (గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ రిజర్వాయర్ నిర్మాణమునకు పరిశీలన జరిగినది.) శ్రీశైలం జలాశయం నుండి పదివేల క్యూసెక్కుల వరద నీటిని తరలించేలా హంద్రీనీవా కాలువను తక్షణం వెడల్పు చేయవలెను.

**2. నీటి నిలువ, నీటిపారుదల వనరుల నిర్మాణం, అభివృద్ధి చేయుట, నిర్వహించుట...** పీ.ఏ.బీ.ఆర్. రిజర్వాయర్కు ఉన్న లీకేజీలను నివారించి, ఆనకట్టను బలోపేతం చేసి 11 టీఎంసీల నీటిని నిలువ చేసుకునేలా అభివృద్ధి చేయవలెను. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ద్వారా ప్రతిపాదించిన మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సూక్ష్మ సాగునీటి పద్ధతుల ద్వారా సాగునీటి వసతిని తక్షణం కల్పించవలెను. హంద్రీనీవా కాలువ నుంచి పీ.ఏ.బీ.ఆర్. కుడి కాలువకు లింకు కెనాల్ ఏర్పాటు చేసి కరువు మండలాలైన రాప్తాడు, అనంతపురం, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల పండ్ల తోటలను కాపాడవలెను. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి పెన్నా, చిత్రావతి, వేదవతి, మద్దిలేరు తదితర చిన్న, పెద్ద నదులు, వాగులు, వంకలపైన ఇంకా పెద్ద ఎత్తున చెక్ డ్యాములు నిర్మించవలెను. జిల్లాలో ఉన్నటువంటి అన్ని చెరువులను, కుంటలను, చెక్ డ్యాములను హంద్రీనీవా, తుంగభద్ర నీటితో నింపుటకు అవసరమైన వనరులు (ఫీడర్ చానల్స్) ఏర్పాటు చేయవలెను.

**3. సూక్ష్మ, సమగ్ర నీటి వినియోగ పద్ధతులు...** ఉమ్మడి అనంతపురం జిల్లాకు నీటి తరలింపు అతి కష్టంతో కూడుకొని ఉన్నందున అన్ని పంటలకు అందరూ రైతులకు 90 శాతం సబ్సిడీతో బిందు తుంపర సేద్య




పరికరములు అందించవలెను. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి పెద్ద పెద్ద చెరువులను నీటి సంపులుగా ఉపయోగించుకొని సామూహిక బిందు తుంపర సేద్య పతకములను విరివిగా అభివృద్ధి చేయవలెను.

**4. పండ్ల తోటల రైతులకు ప్రోత్సాహకాలు.**

**5. పండ్ల తోటల వ్యవసాయ యాంత్రీకరణ...** పండ్ల మొక్కల రకములపై పరిశోధన, అభివృద్ధి చేసి నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చునటువంటి చీడపీడలను తట్టుకునేలా సరికొత్త పండ్ల మొక్కల రకములను అభివృద్ధి చేయవలయును. నాణ్యమైన పండ్ల మొక్కలను అభివృద్ధి చేసి ప్రభుత్వమే సబ్సిడీతో అందించవలెను. పండ్ల తోటలు కాపునకు వచ్చువరకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే అందించవలెను. ప్రభుత్వ ఉద్యాన వ్యవసాయ అధికారులను సరిపడనంతమందిని నియమించవలెను. ప్రభుత్వ ఉద్యాన వ్యవసాయ అధికారులు నిరంతరం పంటలను పరిశీలించి పంటల ఎదుగుదలకు చీడపీడల నివారణకు రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చుటకు చర్యలు తీసుకోవలెను. పండ్ల తోటల పెంపకమునకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, వాటి పనిముట్లు, పురుగుమందులు పిచికారి చేయుటకు అవసరమైన డ్రోన్లు, ఆధునిక పంటకోత పరికరములు సబ్సిడీతో అందించవలెను. పండ్ల తోటల పెంపకంలో అతి ముఖ్యమైన చిన్న ట్రాక్టర్లను 70 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందించవలెను. పండ్ల తోటలలో కలుపు నివారణకు అత్యాధునిక యంత్ర పరికరములను అందించవలెను. పచ్చదనం పెంపొందించుటకు పర్యావరణ పరిరక్షణకు పండ్ల తోటలు ఇదోదికముగా ఉపయోగపడుచున్నవి కావున పండ్ల తోటల పెంపకంనకు విరివిగా సహాయ సహకారములు అందించవలెను.

**6. పండ్ల తోటల ఉత్పత్తులకు మార్కెటింగ్ వసతులు కల్పించుట. 7. పండ్ల ఉత్పత్తులకు ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పుట...** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పండించుచున్నటువంటి చీని, మామిడి, అరటి, టమోటా, పపాయ, జామ, సపోటా, నేరేడు, ఉసిరి, ఖర్జూర, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, రేగు, దానిమ్మ, ద్రాక్ష, కళింగర, దోస పండ్ల ఉత్పత్తుల విక్రయించుటకు 500 ఎకరంలలో విశాలమైన అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయవలెను. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పండించుచున్నటువంటి చీని, మామిడి, అరటి, టమోటా, పపాయ, జామ, సపోటా, నేరేడు, ఉసిరి, ఖర్జూర, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, రేగు, దానిమ్మ, ద్రాక్ష, కళింగర, దోస పండ్ల ఉత్పత్తులను ఉప ఉత్పత్తులుగా మార్చుటకు

### పండ్ల తోటల రైతుల తరపున అనంత రాముడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించిన అంశాలు

- తుంగభద్ర ,కృష్ణా నదుల నుంచి వరద నీటిని తరలించుట
- నీటి నిలువ, నీటిపారుదల వనరుల నిర్మాణం, అభివృద్ధి చేయుట, నిర్వహించుట
- సూక్ష్మ సమగ్ర నీటి వినియోగ పద్ధతులు
- పండ్ల తోటల రైతులకు ప్రోత్సాహకాలు
- పండ్ల తోటల వ్యవసాయ యాంత్రీకరణ
- పండ్ల ఉత్పత్తులకు మార్కెటింగ్ వసతులు కల్పించుట
- పండ్ల ఉత్పత్తులకు ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పుట
- ఉపాధి హామీ పథకమును వ్యవసాయమునకు అనుసంధానించుట



అవసరమైన ప్రాసెసింగ్ యూనిట్లునెలకొల్పవలెను. ఈ మార్కెట్ యార్డులో పండ్ల ఉత్పత్తులను, ఉపఉత్పత్తులను నిలువ చేయుటకు పెద్ద ఎత్తున కోల్డ్ స్టోరేజ్ లు నిర్మిం చవలెను. పళ్ళు, పండ్ల ఉత్పత్తులను అంతర్జాతీయ నగర ములకు ఎగుమతి చేయ ుటకు ఎయిర్ కార్గో సౌకర్యము కల్పించవలెను. ఈ అత్యాధునిక మార్కెట్ యార్డు ఏర్పాటు వలన రైతుల ఆదాయం గణనీయంగా పెరుగును. రవాణా రంగము అభివృద్ధి చెందును. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాది కలుగును. ప్రభుత్వమునకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరును.

**8. ఉపాధి హామీ పథకంను వ్యవసాయమునకు అనుసంధానం చేయవలెను...** ఈ విషయాలను అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతు సంఘం తరపున అనంత రాముడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విన్నవించారు. సీఎం చంద్రబాబు ఈ అంశాలకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా అనంత రాముడు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పండ్ల తోటలను అనంతపురం జిల్లాలో సాగు చేస్తున్నారని తెలిపాడు. హార్టికల్చర్ హబ్బుకు ప్రోత్సాహకాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరినట్లు అనంత రాముడు తెలిపారు.

## కృష్ణాపురంలో ఘనంగా వనభోజన మహోత్సవం



**గార్లదిన్నె మార్చి 28 మనం న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణాపురంలో సీతారాముల కళ్యాణోత్సవం మరుసటి రోజు గ్రామ ప్రజలు కలిసికట్టుగా వనభోజన మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. కార్యక్రమంలో భాగంగా శనివారం ఊరందరూ పొలిమేరదాటి, గ్రామం విడిచి వనభోజన కార్యక్రమం పిల్లాపాపలతో ఆటపాటలతో సంతోషంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఊరిలో ఎవరు పొయ్యి వెలింగించకుండా ఊరికి దూరంగానే అందరూ భోజనాలు చేసుకొని, ఆనందంగా గడిపారు. కొన్ని తరాల నుంచి ఈకార్యక్రమాన్నిఆచారంగా పాటిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఆనవాయితీగా జరిపి ఆదర్శంగా ఉండటం విశేషం.

## అక్కులప్ప కుటుంబానికి పరిటాల శ్రీరామ్ పరామర్శ



**ఆత్మకూరు మార్చి 28 మనంన్యూస్ :** మండలపరిధిలోని మదిగుబ్బ గ్రామానికి చెందిన మాజీఎంపీటీసీ హక్కులప్ప గత రాత్రి ఆత్మహత్య చేసుకున్నారు విషయంతెలుసుకున్న ధర్మవరంఇన్చార్జి పరిటాలశ్రీరామ్ అనంతపురం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మార్చురీలో ఉన్న హక్కులప్ప భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

## కూడేరులో స్వచ్ఛ రథం లాంఛనంగా ప్రారంభ మహోత్సవం

### ఎంపీడీవో కుల్లాయి స్వామి, సర్పంచ్ లలితమ్మ, సిఐ రాజు, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి



**కూడేరు మార్చి 28 (మనం న్యూస్) :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు నిత్యవసర సరుకులు స్వచ్ఛ రథమును శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణము నందు ప్రారంభించారు, స్వచ్ఛ రతము కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల యందు లబ్ధిదారుల ఇళ్లలో పనికిరానటువంటి ఇనుప వస్తువులు,ప్లాస్టిక్ పేపర్లు, అట్టముక్కలు, పనికిరాని పుస్తకాలు మొదలైన వాటిని స్వచ్ఛరతం ఆపరేటరు ద్వారా సేకరించి దానికి తగినంత లబ్ధిదారులకు కావలసిన నిత్యవసర సరుకులు స్వచ్ఛరతము నందు లభించు వస్తువులను ఇవ్వడం జరుగుతుందని. దీనివల్ల పల్లెల్లో పరిశుభ్రత పెరిగి గ్రామాలలో స్వచ్ఛత మరియు ఆదాయం చేకూరే విధంగా స్వచ్ఛరతము రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ప్రవేశపెట్ట పెట్టడం జరిగినదని అధికారులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి కుల్లాయి స్వామి, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ,డిప్యూటీ ఎంపీడీవో జిలాన్ భాష, సీఐ రాజు,పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ రమాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, కూడేరు సింగల్ విండో ప్రెసిడెంట్ జయప్రకాష్ జయప్రకాష్ గౌడ్,బాట వెంకటేశు ,బొమ్మయ్య, నారాయణస్వామి,గొల్ల వెంకటేశులు,ఎద్దుల సుధాకర్ నాయుడు, అంకె ఎర్రి స్వామి, మద్దినేని శ్రీనివాస్ నాయుడు, రోగెన్న గారి నాగరాజు, శ్రీనివాసులు, రామకృష్ణ నాయక్, అంతర ్గంగాబాలన్న, డీలర్ శివప్రసాద్ నాయక్, కటిక ఎర్రి స్వామి తదితరులుపాల్గొన్నారు